నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

బుధవారం 13 డిసెంబర్ 2023
WEDNESDAY, DECEMBER 13, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు : 8
PAGES



## ఎమ్మెల్యే అనుచరులను శిక్షించాలి

మేయర్‌తో కలిసి సీపీకి ఫిర్యాదు చేస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్

### ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం చట్టవిరుద్ధం

- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శిలాఫలకం ధ్వంసం చేయడంపై సీపీకి ఫిర్యాదు

8

## కాంగ్రెస్ సర్కారు మా పొట్టకొట్టింది

- వందలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి
- మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రద్దు చేయాలి
- జనగామ జిల్లా బచ్చన్నపేట చౌరస్తాలో రాస్తారోకో చేసి నిరసన తెలిపిన ఆటోడ్రైవర్లు

8



జనగామ జిల్లా బచ్చన్నపేటలో రాస్తారోకో చేస్తున్న ఆటోడ్రైవర్లు



మంత్రులు దామోదర, దుద్దిళ్లతో కలిసి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## బీఆర్ఎస్ అధినేతకు పరామర్శ

- ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఉమ్మడి జిల్లా నేతలు
- త్వరగా కోరుకోవాలని ఆకాంక్ష
- కేసీఆర్‌ను కలిసినవారిలో ఎర్రబెల్లి, మధుసూదనాచారి, రెడ్యా, రాజయ్య, శ్రీనివాస్‌రెడ్డి

8లో

## శిక్షణతో సాధికారత



సెర్ప్ ఆధ్వర్యంలో మహిళలు తయారు చేసిన జూట్‌బ్యాగులు

- ఆడబిడ్డలకు స్వయం ఉపాధి చూపిస్తున్న 'సెర్ప్'
- కుట్టు శిక్షణతో జీవితాల్లో మార్పు
- జూట్ బ్యాగుల తయారీతో ఉపాధి పొందుతున్న మహిళలు
- ప్లాస్టిక్ రహిత సమాజానికి ఉడుతా సాయం

- మధ్య పేజీలో

## ఓఎస్సీ సర్వే షురూ

# చదువు సాఫీగా సాగేలా..

- బడీడు పిల్లలను చేర్పించడమే లక్ష్యం
- సీఆర్పీ, ఐఈఆర్పీలతో ఇంటింటా సర్వే
- 6నుంచి 19 ఏళ్లలోపు బడి బయట పిల్లల గుర్తింపు
- ఈ నెల 11నుంచి జనవరి 11వరకు సర్వే
- గుర్తించిన పిల్లల వివరాలు ప్రబంధ్ పోర్టల్‌లో అప్‌లోడ్



ధర్మతండా చేనులో సర్వే నిర్వహిస్తున్న సీఆర్పీ కవిత, హెచ్ సురేశ్‌రెడ్డి



బడి బయట, మధ్యలో చదువు మానేసిన పిల్లలను గుర్తించే సర్వే ముమ్మరంగా కొనసాగుతున్నది. బడీడు పిల్లల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్బంధ విద్యాహక్కు చట్టాన్ని అమలుచేస్తున్నాయి. ఇందులో భాగంగా పాఠశాలలకు రాని బడీడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేందుకు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఈ నెల 11 నుంచి జనవరి 11వరకు సర్వే కొనసాగుతుంది. ఓఎస్‌సీ (ఔట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్) పేరిట నిర్వహించే సర్వే ద్వారా 6-14 ఏళ్ల పిల్లలను, అదే విధంగా కళాశాల స్థాయిలో 15-19 ఏళ్ల పిల్లలను వేర్వేరుగా గుర్తించి జాబితాను రూపొందించి, వీరి వివరాలను ప్రబంధ్ పోర్టల్‌లో నమోదు చేస్తారు.

*- నెల్లికుదురు/భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 12*

- మధ్యపేజీలో